

మహిళా శక్తి చాలా గొప్పది 3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం । 16 । జూలై । 2025 పేజీలు 4





## నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 15** నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఎలాంటి ఇన్‌ఫ్లో రావడంలేదని ప్రాజెక్టు ఏఈఈ సాకేత్, శివప్రసాద్ తెలిపారు. జలాశయం నుంచి ప్రధాన కాలువ ద్వారా వర్షాకాలపు వరి నాట్ల కోసం 1, 000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. పది రోజుల పాటు నీటి విడుదల కొనసాగుతుందని అన్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ తక్కువగా ఉన్నందున ఆయకట్ట కింది రైతులు నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.703 టీఎంసీల నీటి నిల్వ ఉందని చెప్పారు. పరిసర ప్రాంత ప్రజలు, మరియు పశువులను నీటి కాలువలోకి దింపరాదని హెచ్చరించారు.

## సోనియాశంకర్ ఫౌండేషన్ అభినందించిన కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 15. ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి కోసం 60 మందికి కుట్టు మిషన్ల శిక్షణ మెచ్చిన సోనియా శంకర్ ఫౌండేషన్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ అభినందించారు. సోమవారం సాయంత్రం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సోనియా శంకర్ ఫౌండేషన్ వారు కలసి బేటీ బచావో బేటీ పడవో పథకము లో భాగంగా కుట్టు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ పొందిన 60 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాలు సాదికరత సాధించాలి అంటే ఆర్థికంగా వారు వారి కాళ్లపై నిలబడే విధంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని, స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల, సోనియా శంకర ఫౌండేషన్ చైర్మన్ శంకర్ బొలెరావు, వైస్ చైర్మన్, శిక్షణ నిచ్చిన సోనియాశంకర్, జిల్లాలోని సిడిపిఓలు సూపర్వైజర్ జిల్లా మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.



## మార్చురి గదిని దూరంగా నిర్మించాలి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై 15.** బాన్సువాడ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణంలో భాగంగా మార్చురీ గదిని బాలికల ఆశ్రమ వసతి గృహం దూరంగా ఉండేలా నిర్మించాలని కోరుతూ మంగళవారం ఆస్పత్రి ఆర్ఎంవో సుజాతకు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మార్చురీ గది వల్ల విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురికావడమే కాకుండా భయాందోళనకు గురయ్యారని, నూతనంగా నిర్మిస్తున్న మార్చురీ గదిని వేరే చోటకు మార్చి నిర్మించాలని కోరారు. మార్చురీ గది మార్చనీయడల విద్యార్థులచే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కౌన్సిల్ సభ్యులు తూప్తి ప్రసాద్, నాయకులు చిదూర సాయిలు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి.అందే చిరంజీవి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్. సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్, సాయి.నాగరాజు సాయి రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి ప్రతినిధి జూలై 15. ప్రజాజ్యోతి** అధికారులు సమన్వయంతో జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు లతో కలిసి జిల్లాస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ వానాకాలం ప్రారంభమై దోమలు అధికంగా పెరిగి అవి కాటు వేయడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు త్వరగా వ్యాపించేందుకు ఇది సరైన సమయమని ఈ సమయంలోనే అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలు మరియు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని, త్రాగునీరు కలుషితమైతే డయేరియా వ్యాపిస్తుందని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లను సరి చూసుకోవాలని ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీటి వాటర్ ట్యాంకులను శు భ్రం చేయాలని ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో జిల్లా మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను చేర్చి పర్యవేక్షించాలని అన్నారు. ప్రతివారం రెండుసార్లు డ్రైడేగ నిర్వహించాలని అన్నారు. దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా లోపల వేరే వేరే ప్రాంతాల్లో సర్దుబాటు చేయాలని అన్నారు. హైరిస్క్ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మందులు, పాముకాటు, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని అన్నారు. ఎల్లారెడ్డి ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను కేటాయించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా మాట్లాడుతాను అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇకనుండి పరుగేట్టాలని అన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందుగా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణం కొనసాగిన కొద్దీ అందించే పేమెంట్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇసుక సరఫరాకు ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకువాలన్నారు. ఇసుక రవాణకు ట్రాక్టర్ చార్జీలు లబ్ధిదారులకు భారం కాకుండా అధికారులు ఫిక్స్ చెయ్యాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టని వారు ఎందుకు కట్టడం లేదో జిల్లాలో 5 రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి తెలుసుకోవాలన్నారు.

ప్రభుత్వంను నమ్ముకొని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. అదికారులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రూప్ పెర్పాటుచేసుకొని ఏ ఒక్క గ్రామంలో కూడా సమస్య రాకుండా త్రాగునీరు సరఫరా చెయ్యాలన్నారు. అలాగే పట్టణాల్లో కూడా సరఫరా చెయ్యాలి. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరై టెండర్ స్థాయిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలని, ఇందిరా మహిళా శక్తి భవనం నవంబర్ లో ప్రారంభించేలా డే అండ్ నైట్ పనిచెయ్యాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలి. ఇవి పూర్తయితే మళ్ళీ మిగతా వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. 14 వేల 500 అంగన్వాడీ పోస్టులను త్వరలో ప్రభుత్వం భర్తీ చేయనున్నదని తెలిపారు.ఎరువుల కొరత లేకుండా వ్యవసాయశాఖ మంత్రితో మాట్లాడి జిల్లాకు అవసరమైన ఎరువులను సరఫరా చేయిస్తానన్నారు. పేదలను ఇందిరమ్మ ఇండ్లలోకి పంపించినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషిచేయ్యాలన్నారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 15.** బాన్సువాడ పట్టణంలోని ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాస బోనాల పండుగ ఉత్సవాలలో సతీ సమేతంగా పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకుని ఊరేగింపు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పోచారం పుష్ప , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు బోనాల ఉత్సవాలలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆరే కటిక సంఘం సభ్యులు, అమ్మవారి భక్తులు.





## బాధిత కుటుంబానికి పరామర్శ

### స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**రామారెడ్డి జూలై 15 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రామారెడ్డి గ్రామంలో మంగళవారం ఏఎంసీ డైరెక్టర్ రావు ఫ్ , తల్లి పరమావధించడం వలన వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో ఆయా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 15.** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మెరాకు మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అద్వర్యంలో బీసీల 42% రిజర్వేషన్ కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న బీసీల మహా ధర్నాకు బాన్సువాడ నియోజకవర్గం వివిధ మండలాల నుండి తరలి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్, గాండ్లా కృష్ణ, శివ సూరి, నర్సింలు గౌడ్, చాకలి సాయిలు, మన్నె అనిల్,శంకర్, సంజయ్, గోపాల్, రాజ్ కుమార్ తధీతరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి చాలా గొప్పది



**కామారెడ్డి ప్రతినిధి జూలై 15. ప్రజాజ్యోతి** మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క కామారెడ్డి పట్టణంలోని వెలమ సంక్షేమ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాఖ్యకు బ్యాంకు లింకేజీ రుణం 20 కోట్ల 56లక్షల రూపాయల చెక్కును, కామారెడ్డి నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు 5 కోట్ల 28 లక్షల రూపాయల వడ్డీ రాయితీ చెక్కును, లోన్ భీమా కింద 22 లక్షల రూపాయల చెక్కును, ప్రమాద భీమా కింద ముగ్గురు సభ్యుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు రూపాయల చెక్కు ను అందించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసారి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళాశక్తి చాలా గొప్పదని, కోటి మంది మహిళను కోటిశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. మహిళలను అభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందినదిగా భావించవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. ఉక్కు మహిళ ఇందిరా పేరుతొ ఇందిరా మహిళా శక్తి పథకానికి ఆ పేరు పెట్టారు.

మహిళల ఆర్థిక అభివృద్ధి చెందెందుకు 28000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను గత సంవత్సరం ఇచ్చాము. వందల రూపాయల నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి రాష్ట్రంలోని ఐకెపి మహిళా సంఘాలు అభివృద్ధి చెందాయి. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కొరకు సోలార్ విధ్యుత్,పెట్రోల్ పంపు, లాంటి వ్యాపారాలను మహిళ సంఘాలతో ప్రారంభిస్తున్నాము. పసుపు వేరే రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా జిల్లాలోని మహిళా సంఘాలు ఎదగాలి. ఫ్రీగా ప్రయాణించడమే కాకుండా ఆర్టీసీ బస్ లకు ఓనర్లను కూడా మహిళలను చేసాము. మహిళా సంఘాలకు గోదాములను కూడా అందించెందుకు ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ప్రభుత్వ బడులలో యూనిఫామ్ కుట్టడం ద్వారా గత సంవత్సరం 30 కోట్లు రూపాయలను మహిళా సంఘాలు అర్జించాయి. ప్రభుత్వ హాస్టల్ లలో సరుకులు సరఫరా చేసేందుకు మహిళా సంఘాలకు అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం మీరు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తోంది. మీరు పట్టుదలగ ఎదగాలి. క్రమశిక్షణతో మీరు తీర్చే అప్పులు ఆదర్శగా నిలుస్తున్నాయి. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది పడే లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానిలో రుణాలను మహిళా సంఘాల ద్వారా అందిస్తున్నాము.మహిళా సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ప్రమాద భీమా ఇస్తున్నాము.మహిళలు వంటింటికే పరిమితం కాదు. శృజనాత్మకంగా అలోచించి సొంతగా చిన్న చిన్న వ్యాపారాలు, బృందంగా ఇతర వ్యాపారాలు చేసుకోవాలి. సంఘం సభ్యులకు కష్టకాలంలో ఓదార్పు, ఆర్థిక భరోసా ఇస్తది.మహిళలందరు సభ్యులుగా చేరాలి. ఎవరిమీద ఆధార పడకుండా బ్యాంక్ లింకేజి రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారావేత్తలుగా ఎదగాలి.

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ..మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలను అందిస్తుంది.

అర్హులకు వారం రోజుల్లో రేషన్ కార్డులను అందిస్తాం. మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించినందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మాట్లాడుతూ ఈ వేడుకల్లో మంత్రి పాల్గొనడం చాలా సంతోషం గా ఉంది. జిల్లాలో మహిళా సంఘాల కోసం సోలార్ యూనిట్, పెట్రోల్ బంక్ ప్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో మహిళ శక్తి సంఘం భవన నిర్మాణం జరుగుతుంది. జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక రుణాలు అందించి రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నాగన్న బావి నమూనాతో సిల్వర్ పిలిగ్రిలో ప్రత్యేకంగా చేయించిన జ్ఞాపికను మంత్రికి అందజేసి సన్మానించారు. ప్రత్యేకంగా రూపొందించిన గజమాల, కిరీటముతో మంత్రిని జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేకంగా సన్మానించింది. అనంతరం మంత్రివర్యులు మహిళా సంఘాల సభ్యులతో గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బాలరాజు, సెర్ప్ సీఈఓ నగేష్, డిఆర్డిఓ సురేందర్, అధికారులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం...



**కామారెడ్డి ప్రతినిధి జూలై 15. ప్రజాజ్యోతి** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభరా లక్ష్మణ్ యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల ముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లేషన్ పేరుతో పారి బహిరంగ సభ నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీని ఇచ్చింది ఇప్పుడు ఆ హామీని నిలబెట్టు కోడంపై హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాతెలంగాణ జన సమితి తరపున ముఖ్యమంత్రికి మహమ్మద్ షబ్బీర్ అలికి, కోదండరాం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపదింది. తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది అన్నారు. ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుందనీ అన్నారు. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్, పట్టణ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డులు రెన్యువల్ కోసం మీసేవా చుట్టూ ప్రదక్షిణలు

**రామారెడ్డి జూలై 15(ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేక పోవడం వలన ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మరియు కామారెడ్డి కేంద్రంలో మీసేవ కేంద్రాల్లో భవన నిర్మాణ రంగాల సంక్షేమ మండలి జారీచే లేబర్ కార్డులను మీ సేవలో అప్లై చేయడం లేదు ఏదో, ఏవో రకరకాల కారణాలు చెప్పు భవన కార్మికులను నెలల తరబడి మీసేవ కేంద్రాల చుట్టూ తిప్పించుకుంటున్నారు. మరికొన్ని మీసేవ కేంద్రాలు అధిక రుసుము తీసుకొని చేస్తున్నారు. ఈ విషయమే విచారణ జరిపి భవన నిర్మాణ రంగాల కార్మికులకు న్యాయం చేయాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ అన్న జిల్లా నాయకులు అబ్దుల్ రజాక్, జిల్లా ప్రచార కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళ్ళపల్లి నారాయణ, తదితరుల సమక్షంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.





## నూతన పాఠశాల ఏర్పాటుకు నివేదిక

### మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 15** పెద్ద కొడపగల్ మండలంలోని పోచారం గ్రామ పంచాయతీ పరిధిలోని రామ్ రావు మహరాజ్ తాండలో నూతన పాఠశాల ఏర్పాటుకు ఉన్నత అధికారులకు నివేదిక అందజేసినట్లు మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ .... తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన పిర్యాదు మేరకు రామ్ రావు మహరాజ్ తండాలో నూతన పాఠశాలల ఏర్పాటు కొరకై సందర్శించడం జరిగిందని తెలిపారు. రామ్ రావు మహరాజ్ తాండ పిల్లలు చదువుకోవడానికి కాలి నడకన తలబ్ తండాకు ప్రయాణం చేసి చదవుకుంటున్నారని, విద్యార్థులకు కష్టంగా ఉందని తాండలోనే పిల్లలకు విద్యను అందించే విదంగా కృషి చేయాలని ప్రజావాణిలో తాండ వసూలు వినతిపత్రాన్ని అందించడంతో తండాను సందర్శించి తండాలో సర్వే చేయగా సుమారు మొత్తం 38 మంది విద్యార్థుల వరకు ఉన్నారని తెలిపారు.అందులో 0-5 సంవత్సరాల లోపు పిల్లలు 14 మంది విద్యార్థులు,6-14 సంవత్సరంల లోపు విద్యార్థులు 24 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తాండ విద్యార్థులకు విద్యను అందించే విదంగా కృషి చేస్తానని తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### సిఐ రవికుమార్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూలై 15** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని బిచ్కుంద సీఐ రవికుమార్ అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై అరుణ్ కుమార్ తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం సిఐ రవికుమార్ మాట్లాడుతూ... చెట్ల శాతం పెరిగితే మనుషులకే కాకుండా జంతువులు, పశుపక్షాదులకు కూడా జీవించడానికి అనుకూల వాతావరణం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలైన నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించాలని ఆయన సూచించారు. వృక్షాల శాతం తక్కువగా ఉండటంతో పర్యావరణ సమస్యలు పెరిగిపోతున్నాయని, అందుకే బాధ్యతగా మనమందరం మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ..... వేసవికాలంలో సేద తీర్చుకునేందుకు మొక్కలు పెద్దవిగా మారి ఎంతో ఆసరాగా మారుచున్నాయని అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం సిఐ రవికుమార్ పోలీస్ స్టేషన్ లో రిజిస్టర్లను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



ఏర్గట్ల జులై 15: (ప్రజాజ్యోతి) మండలంలోని తొర్తి గ్రామం లో శివరాత్రి రమ్యకి అనారోగ్యం వల్ల వైద్యం చేయించుకోవడం జరిగింది. దానికి సంబంధించిన బిల్లులను 20,000/, రూపాయల చెక్కుని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూపాయలను ఇప్పించడం జరిగింది. చెక్కును తొర్తి కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులు ముత్యాల సునిల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో తొర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు మహేష్, మండల యువజన నాయకులు దానం గంగమోహన్, సుమన్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కౌడ పెద్ద బూమేష్, తొర్తి గ్రామ యువజన అధ్యక్షుడు అద్వాల గంగాధర్, కుండా షేకర్, జంబూక శెంకర్, మదం సురేష్ పల్లపు గంగాధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాడి తప్పిన పాఠశాల పనితీరు

### ఆగ్రహం వ్యక్తం చేసిన మండల విద్యాధికారి



**బోధన్ జూలై 15 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరు గాడి తప్పింది. మంగళవారం ఉదయం మండల విద్యాశాఖ అధికారి గాలప్ప ప్రార్థన సమయానికి వెళ్లి తనిఖీ చేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు, మరో ఇద్దరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాచారం లేకుండానే విధులకు గైరు హాజరయ్యారు. మరో నలుగురు ఉపాధ్యాయులు ఆలస్యంగా విధుల్లోకి వచ్చారు. గత కొంతకాలంగా పాఠశాల పనితీరుపై పలు విమర్శలు వచ్చాయి. తరగతి గదుల్లో నేరుగా ఉపాధ్యాయులు సెల్ఫోన్లు వాడడం, సమయానికి తరగతి గదుల్లోకి బోధన కోసం వెళ్లకపోవడం ఇలాంటి విషయాలు బయటపడ్డాయి. దీనితో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఉపాధ్యాయులను సంజాషి కోరారు. అయినప్పటికీ అధ్యాయంలో మార్పు కనబడకపోవడంతో ఎం ఈ ఓ గాలప్ప తనిఖీ చేశారు. ఇందులో కూడా ప్రార్థన సమయానికి పలువురు ఆలస్యంగా విధులకు వచ్చారు. మరికొందరు ముందస్తుగా చెప్పకుండానే విధులకు గైర్హాజరయ్యారు. తాను పరిశీలించిన లోపాలను జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదికలు అందజేస్తామని ఎంఈఓ గాలప్ప తెలిపారు.

# చెరుకు సాగును పరిశీలించిన మండల వ్యవసాయధికారి

నాగిరెడ్డిపేట్,జులై15(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న చెరుకు పంటను మంగళవారం మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా నీటి వసతి తక్కువగా ఉన్న బిందు సెద్యంను ఉపయోగించుకొని చెరుకు పంటను రైతులు సాగు చేస్తున్నారని,చెరుకు పంటలో ప్రధాన విత్తనాలైన సివో 297,సివో 1218 రకాలను సాగుచేసి పునరుత్పత్తి పంటలను పండిస్తున్నారని ఈ పంటలో వచ్చే చీడ పిడల సమస్యలు వాటి నివారణ గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.





## తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

### ఆయనపై చర్యలు తీసుకోవాలి

**రెంజల్, జులై 15(ప్రజాజ్యోతి ):** ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాక్యాలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేసి తీన్మార్ మల్లన్న దిష్టి బొమ్మను దాహనం చేశారు. రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో గల చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాక్యాలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై వెంటనే చర్యలు తీసుకోవాలని రెంజల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. తక్షణమే అతనిని ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వాక్యాలు చేసే అర్హత తీన్మార్ మల్లన్నకు లేదని ఆమెపై అనుచిత వాక్యాలు చేసినందుకు గాను వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఏకార్ పాషా, రాఘవేందర్, కాశం సాయిలు,రఫీక్, రాఘవచారి,మౌలానా, రాము, భూమేష్, తిరుపతి,సాయిరెడ్డి, ముఖిత్, ప్రవీణ్, జాగృతి మండల అధ్యక్షులు వినయ్, నరేష్, గంగాధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.54.61 లక్షలు జమ

**నాగిరెడ్డిపేట్,జులై15(ప్రజాజ్యోతి):** ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం కింద నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళ సంఘాలకు వడ్డీలేని రుణం జమ అయినట్లు ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని 578 మహిళ సంఘాలకు గాను రూ.54లక్షల 61 వేల రూపాయలు జమ అయ్యాయని గత సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రుణాలు తీసుకున్న మహిళ సంఘాల ఖాతాలో నగదు జమ అయ్యిందని ఆయన తెలిపారు.వీటికి సంబంధించిన చెక్కులను త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# రెండు చుక్కలకే 200 లీటర్ల కల్తీ ఆయిల్?

### జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు
### ప్రజాజ్యోతి రిపోర్టర్ ఫిర్యాదు చేస్తే అప్లికేషన్ ఇవ్వాల్సిందే..?
### తూతూ మంత్రంగా తనిఖీలు?
### కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జోరుగా కల్తీ నూనెలు
### ఇప్పటికైనా పాలన అధికారి స్పందించేనా?

**కామారెడ్డి ప్రతినిధి జూలై 15.** ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జోరుగా కల్తీ ఆయిల్ కొనసాగుతున్న పట్టించుకునే అధికారులు పట్టించుకోక పర్యవేక్షణ లేక తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ కల్తీదారులకు వత్తాసు పలుకుతున్నారా...? మార్కెట్లో పల్లిల రేటు విలువ ఎంత.. ప్రస్తుతం కిలో ఆయిల్ విలువ ఎంత..? ఈ యొక్క వివరణ చాలు..? ప్రజలకు విలువైన సమాచారం ప్రశ్నార్ధకంగా మారింది. ఇలాంటి ఆయిల్ ని ఎందుకు తయారు చేస్తున్నారు. ఎవరు చేయమన్నారు. ఎందుకు చేస్తున్నారు ప్రశ్నించే అధికారులు తొత్తులుగా మారారా..? ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ లేదా, అస్తవ్యస్తంగా కల్తీ ఆయిల్ ని ఇతర రాష్ట్రాల నుండి క్రూడ్ ఆయిల్ గా దిగుమతి చేస్తూ రిఫైండ్ ఆయిల్, బ్రాండెడ్ ఆయిల్, అంటూ లేబల్ వేస్తూ భారీగా దండుకుంటున్న వైనం ఇలాంటి చర్యలపై అధికారులు పట్టించుకోక ప్రశ్నించే గొంతుకను నొక్కిస్తున్న వైనం, ఏదైనా వివరణ కావాలి అంటే ఆఫీస్ కొచ్చి మీరు అడగండి.. అంటూ మాట దాటే వేస్తున్న వైనం, ఇలాంటి అధికారులు ఆ యొక్క కల్తీ తయారవుతున్న వారిని ప్రశ్నించక అమ్ముతున్న వారిని ఎక్కడి నుంచి దిగివచ్చేస్తున్నారు ఎక్కడ తయారు చేస్తున్నారు అనే వివరణ లేకుండా విచ్చలవిడిగా ఇదేచ్ఛగా ఇష్టం వచ్చిన లేబర్స్ పేర్లతో కల్తీ ఆయిల్ ని అమ్ముతున్నట్టు కామారెడ్డి జిల్లాలో జోరుగా సాగుతున్న ప్రచారం అదేవిధంగా ఇట్టి విషయంపై సంబంధిత కొందరు డాక్టర్లను వివరణ కోరగా ఇలాంటి ఆయిల్ తయారవడం కృత్రిమంగా తయారు చేస్తున్న ఆయిల్ మాత్రమే ఇలాంటి ఆయిల్ ను వంటలకు వినియోగించడం తినుబండారాలకు సేవించడం ఆరోగ్యానికి హానికరం నాడీ వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉన్నాయని చెప్పగానే చెప్తున్నా డాక్టర్లు..? వాస్తవానికి ఇలాంటి ఆయిల్ సేవించడం వలన ఆరోగ్యం మందగించి నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపి, ఆరోగ్యం రోజు క్షమించడం జరుగుతుందని విశ్లేషకులు చెప్తున్న వైనం. వాస్తవంగా పల్లికాయ రేటు మార్కెట్లో ఒక రేటు దాని రిఫైన్ చేసి ఆయిల్ తయారు చేయాలంటే ఎంత ఖర్చుతో కూడుకున్నదో అంతకంటే తక్కువ రేటులో ఆయిల్ ప్యాకెట్లను తయారు చేయడం,టిన్ డబ్బాలను తయారుచేసి మార్కెట్లలో పరిపాటిగా అమ్ముతున్నారు. ఈ ఆయిల్ వెనకాల ఎంత పెద్ద రహస్యం ఉందో అధికారులు తేల్చేపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల ఆరోగ్యం దృశ్య ఫుడ్ సేఫ్టీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆయిల్ తయారు చేస్తున్న ఫ్యాక్టరీలపై తనిఖీలు చేపట్టి వాళ్ళు వాడుతున్న విధానాలపై పర్యవేక్షించి నమూనాలను సేకరించి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారుల పైన లేదా..? అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ నామమాత్రంగా వ్యవహరిస్తూ దిగుమతి చేస్తున్న ఆ ఇల్లు మాత్రమే అమ్ముతున్నారు. అంటూ మాట దాట వేస్తున్న వైనం? అదేవిధంగా ఈ యొక్క జిల్లావ్యాప్తంగా కాకుండా ఇతర జిల్లాలకు, ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు కూడా కామారెడ్డి అడ్డాగా వంట నూనెలను వేల లీటర్ల చొప్పున సప్లై చేస్తున్న వైనం. ఈ ఆయిల్ ఎలా తయారయింది ఎక్కడ తయారయింది. ఎవరు తయారు చేస్తున్నారు. అనే వివరాలను ప్రజా జ్యోతి ప్రశ్నించగా..! అధికారులు మాత్రం ఆఫీస్ కి రండి మీకు ఏదైనా వివరణ ఇస్తాం అంతే చెప్తున్న మా? ఇలాంటి కృత్రిమ ఆయిల్ ని తయారు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా..? జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఉన్నట్టా లేనట్టా ఉంటే ఇప్పటివరకు ఎన్ని షాపులలో నమూనాలు సేకరించారు. సేకరించి శాంపిల్ తయారీ వ్యవస్థను పర్యవేక్షించడం జరిగిందా లేదా..? ఇలాంటి విషయాన్ని దాటవేస్తున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా ప్రజల శ్రేయస్సు కోరి ప్రభుత్వం స్పందించి జిల్లా ఉన్నత అధికారి అదేవిధంగా పాలనాధికారి చొరచూపి కల్తీ ఆయిల్ పై జరుగుతున్న రహస్య వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం అధికారుల పైన ఉందని మేధావి వర్గం భావిస్తుంది. ఈ యొక్క కల్తీ ఆయిల్ పై ప్రభుత్వ పాలనధికారి చర్యలు తీసుకునేనా..? వేచి చూడాల్సిందే అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వారి ప్రాణాలను వారు కాపాడుకోవాల్సిన బాధ్యత వారి పైన ఉన్న నిత్యం ఉపయోగించే వంట సరుకు మంచి నూనె ఎంతైనా అవసరం అలాంటి ఆయన్ని కల్తీ చేస్తున్నారో అనే ఆరోపణలపై కచ్చితంగా ఆయిల్ తయారు చేస్తున్న కంపెనీలు వివరణ ఎందుకు ఇవ్వడం లేదు. వారిపై జిల్లా అధికారులు కల్తీపై ఎలాంటి ప్రెస్ మీట్ పెట్టడం లేదు ముఖ్యంగా చర్యలు తీసుకున్న దాఖలాలు అసలే లేవు ఉంటే చెప్పండి అని ప్రజలు జిల్లా పాలన అధికారిపై విశ్వసిస్తున్నారు. కల్తీపై అధికారులు కరువయ్యారని మేధావి వర్గం భావిస్తోంది. ఆ యొక్క నిండు చుక్కల డ్రాప్ 200 లీటర్ల మంచినీరు సైతం ఆయిల్ గా అలాంటి పదార్థాన్ని మంచి నూనెగా మార్చి ప్యాకెట్ల రూపంగా టిన్ డబ్బాలతో మార్కెట్లో విక్రయిస్తున్న వైనం. దీనిపై అధికారులు చర్య చూపాలి.

